



# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 04-04-2024 సంపుటి : 06 సంచిక : 204 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఏపీ సర్కారుకు హైకోర్టులో షాక్.!!




అమరావతి:ఏప్రిల్ :04.( మహాన్ న్యూస్ )ఎన్నికలకు ముందుకు ఏపీ సర్కారుకు హైకోర్టులో ఊహించని షాక్ తగలింది.ఏపీలో వలంటీర్ల ద్వారా పెన్షన్లు పంపిణీని నిలువరిస్తూ ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టివేసింది.వలంటీర్లు వ్యవస్థ లేని ఇతర రాష్ట్రాల్లో కూడా పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు కదా అని వాఖ్యానించారు.వలంటీర్లపై వచ్చిన ఫిర్యాదులు పరిగణలోకితీసుకొని ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకొంది.ఈసీఐ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్ళలేని వారికి గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు ఇంటి వద్దకు వెళ్ళి అందజేయాలని ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చింది.సజావుగాపెన్షన్ల పంపిణీకి ఈసీఐ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్న నేపథ్యంలో పిల్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది.వలంటీర్లతో సామాజిక పింఛన్లు పంపిణీ చేయించొద్దని కేంద్రఎన్నికల సంఘం ఆదేశించింది.ఎన్నికల విధుల నుంచి వలంటీర్లను దూరంగా ఉంచాలని మరోసారి స్పష్టం చేసింది.కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా ఇటీవల ఓ ప్రకటనలో తెలిపారు.గ్రామ,వార్డు సచివాలయ వలంటీర్లను పెన్షన్ పంపిణీ కార్యక్రమం నుంచి దూరం పెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్లు వెల్లడించారు.వాలింటీర్ల ద్వారాలబ్ధిదారులకుఎటువంటి పథకాలు,పింఛన్,నగదు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఎన్నికల సంఘం సీఈవోకు పంపిన ఆదేశాల్లో స్పష్టం చేసింది.ఎన్నికల కోడ్‌ముగిసేవరకు వలంటీర్లకు ఇచ్చిన ట్యాబ్, మొబైల్‌తో పాటు ఇతర ఉపకరణాలు కలెక్టర్ల వద్ద డిపాజిట్ చేయించాలని ఈసీ ఆదేశించినట్లుమీనాతెలిపారు.ప్రస్తుతంప్రభుత్వంకొనసాగిస్తున్న పథకాలను, నగదు పంపిణీ పథకాలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా,ప్రత్యేకించి ప్రభుత్వ ఉద్యోగులద్వారాఅమలుచేయాలనిఈసీసూచించినట్లు ముఖేశ్ కుమార్ మీనావెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం కోర్టును ఆశ్రయించింది.కోర్టు కూడాఈసీఐ ప్రత్యామ్నాయ తీసుకున్న నేపథ్యంలో పిల్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది.

# చిన్నాన్న చివరి కోరికను నెరవేర్చేందుకే కడపలో పోటీ : పీసీసీ చీఫ్ షర్మిల




అమరావతి : ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సీఎం వైఎస్ జగన్ పై సంచలన ఆరోపణలు చేశారు. చిన్నాన్న వైఎస్ వివేకానందాను హత్య చేయించిన వాళ్లను జగన్ వెనకేసుకొస్తున్నారని, హంతకులను కాపాడుతున్నారని ఆరోపించారు. వివేకాను చంపించిన అవినాష్ (ంలతినిజీబష్త్ర) కు జగన్ టికెట్ ఇవ్వడం తట్టుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో వివేకా హతను వైసీపీ రాజకీయం కోసం వాడుకుందని, విమర్శించారు. నేను కడప ఎంపీగా నిలబాలనేది వివేకా చివరి కోరికను నెరవేర్చడానికే కడప ఎంపీగా పోటీలో దిగుతున్నానని స్పష్టం చేశారు. హంతకుడు అవినాష్‌ను ఎంపీ కానివ్వకపోవడమే నా లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ తరపున కడప ఎంపీగా పోటీ చేస్తు న్నానని ప్రకటించారు. ' ఈ నిర్ణయం సులువైంది కాదని నాకు తెలుసు. కుటుం బం నిలువునా చీలుతుందని తెలిసినా కూడా ఈ నిర్ణయం తీసుకు న్నానని వివరించారు. నా అనుకున్న వాళ్లను జగనన్న నాశనం చేశారని, జగనన్న హత్యా రాజకీయాలను ప్రోత్సహించారని మండిపడ్డారు.

# కూటమిని మరోసారి తరమి కొట్టాలి : సీఎం వైఎస్ జగన్




అమరావతి : ఏపీలో కూటిమి పేరుతో ఎన్నికలకు వస్తున్న పార్టీలను మరోసారి తరమి కొట్టాలని ఏపీ సీఎం వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా మదనపల్లెలో నిర్వహించిన మేమంతా సిద్ధం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీ మేరకు 99శాతం హామీలు నెరవేర్చామని, ఇంటింటికీ వెళ్లి ఓటు అడిగే నైతిక హక్కు వైసీపీకే ఉందని పేర్కొన్నారు. జగన్ సీఎంగా ఉంటేనే పథకాలన్నీ కొనసాగుతాయని అన్నారు. లంచాలు, వివక్ష లేని ఐదేండ్ల వైసీపీ పాలనలో రూ. 2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు.చంద్రబాబు పేరు చెబితే ఒక పథకం కూడా గుర్తుకు రాదని, జగన్ పేరు చెబితేనే సంక్షేమం, అభివృద్ధి గుర్తుకువస్తాయని పేర్కొన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను అడ్డుకునేవారిని ఎన్నికల్లో తగినవిధంగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పేదల భవిష్యత్ కోసం వైసీపీ గెలుపు ఖాయమనిపిస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. 66లక్షల మంది పేదలకు నష్టం కలిగించేలా చంద్రబాబు తన మనుషుల చేత ఫిర్యాదు చేసి పింఛన్లు ఆపే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. మేలు చేస్తున్న వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. విపక్షాల పొత్తుతో ఎవరూ భయపడడం లేదని తెలిపారు.

# నారా భువనేశ్వరి పర్యటన విజయవంతం చేద్దాం...కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఏప్రిల్ 3 డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలంలోని హెచ్. కొట్టాల, గోరుమానుకొండ గ్రామాల్లో 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీకి చెందిన రెండు కుటుంబాలను పరామర్శిం చడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయు డు సతీమణి నారా భువనేశ్వరి 04- 04-24వ తేదీ గురువారం బేతంచెర్ల మండలంలో పర్యటించనున్నారు. ఆమె పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ ఉపాధ్యాక్షులు, డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నారా భువనేశ్వరి సాయంత్రం 3.40 గంటలకు బేతంచెర్ల మండలం హెచ్. కొట్టాల గ్రామంలో దివంగత పువ్వాడ నాగేశ్వర రావు, 4.25 గంటలకు గోరుమానుకొండ లో దివంగత తుపాకుల వెంకటేశ్వర్లు కుటుంబాలను పరామర్శిం చడానికి ఆయా గ్రామాలకు వస్తున్నార ని ఆయన తెలిపారు.



ఈ కార్యక్రమానికి బేతంచెర్ల మండ లంలోని అన్ని గ్రామాల కు చెందిన టిడిపి, అనుబంధ విభాగాలు, కార్మిక సంఘం, తెలుగు మహిళ, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపుని చ్చారు. చంద్రబాబు నాయుడు ని గత ఏడాదిసెప్టెంబరులోప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిన సందర్భంగా నాగేశ్వర రావు, వెంకటేశ్వర్లు హఠాన్మరణం చెందారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు నారా భువనేశ్వరి పార్టీ తరపున ఆర్థిక సహాయం అందించి ధైర్యం చెప్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందని మనమంతా కూడా భరోసా ఇచ్చేలా తరలి రావాలని ఆయన కోరారు.

# పెండింగ్ లో ఉన్న ఫార్మ్

## 6 దరఖాస్తులను క్లియర్ చేస్తున్నాం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు సమావేశం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 03 – సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఈ నెల 4వ తేదీన ఈవీఎం ల మొదటి రాండమైజేషన్ నిర్వహిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు రాజకీయ పార్టీ ప్రతినిధులతో అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు కేంద్రాల నిర్ణయంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఈ నెల 4వ తేదీన ఈవీఎం ల మొదటి రాండమైజేషన్ నిర్వహిస్తామన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలకు సంబంధిచి ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజీని గుర్తించామని రాజకీయ పార్టీ ప్రతినిధుల అభిప్రాయాల మేరకు సంబంధిత ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ కు సమర్పిస్తామన్నారు. హోమ్ ఓటింగ్ కు సంబంధించి పోలింగ్ కేంద్రానికి రాలేని, మంచానికే పరిమితమైన వారికి హోమ్ ఓటింగ్ కల్పించడం జరుగుతోందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా హోం ఓటింగ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.ఓటర్ల జాబితాకు సంబంధించి ఫార్మ్ -6 దరఖాస్తులు 1068, షిఫ్టింగ్ కు సంబంధించి ఏడు దరఖాస్తులు పెండింగ్లో ఉ న్నాయని వీటిని వెంటనే క్లియర్ చేయాల్సిందిగా సంబంధిత రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చిన 101 ఫిర్యాదులను 100 నిమిషాలలోపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. సువిధ యాప్ ద్వారా అనుమతుల కోసం 370 దరఖాస్తులు వచ్చాయని వీటిలో 290 అనుమతులు మంజూరు చేసామని, 30 దరఖాస్తులను తిరస్కరించామని పెండింగ్లో ఉన్న వాటిని క్లియర్ చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ ను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. బార్, మద్యం షాపులు రాత్రులు అధిక సమయం ఉంటున్నాయని... నియంత్రించాల్సిందిగా రాజకీయ పార్టీ ప్రతినిధులు కలెక్టర్ ను కోరారు. ఇందుకు సంబంధించి ఎక్సైజ్ శాఖ నోటీసులు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని దీంతోపాటు 30% అధికంగా విక్రయాలు జరిగితే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.

## జనసేనకు ఎన్నికల కమిషన్ షాక్.. పవన్ కళ్యాణ్‌కు గాజు గ్లాస్ గుర్తు లేనట్టేనా!

సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఏపీలో జనసేన పార్టీకి కొత్త తలనొప్పి మొదలయ్యింది. ఇప్పటివరకు గాజు గ్లాసును తమ పార్టీ సింబల్‌గా జనసేన ప్రకటించుకుంది. దానిపైనే పార్టీ ప్రచారం చేసుకుంది. కానీ ఇప్పుడు ఎన్నికల కమిషన్ ఊహించని షాక్ ఇచ్చింది. ఏజీనిజీబవనిజీ । జనసేనకు ఎన్నికల కమిషన్ షాక్.. పవన్ కళ్యాణ్‌కు గాజు గ్లాస్ గుర్తు లేనట్టేనా!ఏజీనిజీబవనిజీ । సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఏపీలో జనసేన పార్టీకి కొత్త తలనొప్పి మొదలయ్యింది. ఇప్పటివరకు గాజు గ్లాసును తమ పార్టీ సింబల్‌గా జనసేన ప్రకటించుకుంది. దానిపైనే పార్టీ ప్రచారం చేసుకుంది. కానీ ఇప్పుడు ఎన్నికల కమిషన్ ఊహించని షాక్ ఇచ్చింది. గాజు గ్లాస్‌ను ఫ్రీ సింబల్స్ జాబితాలో చేర్చింది. అంటే రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో ఎక్కడి నుంచైనా.. ఎవరైనా సరే ఈ గుర్తుపై పోటీ చేసేందుకు వీలు ఉంటుంది. దీంతో జనసేనలో కొత్త టెన్షన్ మొదలయ్యింది.సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాల్లో ఉన్న గుర్తింపు పొందిన పార్టీల వివరాలను ఇటీవల ఈసీ ప్రకటించింది.

# సంపాదకీయం

గురువారం 04-04-2024

## అవినీతిపై చర్యలకు ఉపక్రమించాలి

విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టల కుంభకోణాలు,అ వినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. పదేళ్లలో వందేళ్ల విధ్వంసం జరిగిందని సిఎం రేవంత్ కూడా పత్రికా ముఖంగా ప్రకటిస్తున్నారు. అయినా సిగ్గూఎగ్గూ లేకుండా ఎదురుదాడే మంత్రం అన్నట్లుగా బిఆర్ఎస్ నేతల వ్యవహారం ఉంది. నిజానికి ఇంతటి విధ్వంసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరగలేదు. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు. తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్న వేళ సిఎం పదవి కత్తిమీద సాము లాంటిదే. ఈ క్రమంలో అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజా మద్దతు రేవంత్‌కు దక్కుతుంది. ఇప్పటికీ విపక్ష బిఆర్ఎస్ చేస్తున్న గోలను ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ..కెసిఆర్ అవినీతి పాలనను ఎండగడుతూనే ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి చేయాలి. అలాగే రేవంత్ కూడా త్రివిక్రముడిగా ముందుకు సాగాలి. ఇటు అంతర్గత శతృవులను, అటు బాహ్య శతృవులను ఎదుర్కోవాలి. ప్రధానంగా బిఆర్ఎస్, బిజెపిలను కూడా ఎదుర్కొనేలా శక్తి సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్ఇనకలు ఇందుకు అతిపెద్ద పరీక్ష పెట్టబోతు న్నాయి. ఎందుకంటే బిఆర్ఎస్, బిజెపి లోపాయకారి ఒప్పందం చేసుకున్నాయని స్వయంగా సిఎం ఆరోపిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణం గా ముందుకు సాగాల్సి ఉంటుంది. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చు కోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను ఢీకొనే ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ప్రధానంగా కెసిఆర్‌ను ధైర్యంగా విమర్శిస్తూ.. అవినీతి కేసులను బట్టబయలు చేస్తూ ముందుకు సాగడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు ఈ విషయం గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం రానీయరు. అయినా కెసిఆర్‌ను, బిఆర్ఎస్‌ను ఢీకొని గట్టిగా ఎదురొడ్డి నిలిచేలా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో సత్తా చాటితే రేవంత్ మరింత బలోపేతం అవుతారు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప ముమ్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. సహజంగానే బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా ఉంటంది. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు.కేసీఆర్‌కు హైకమాండ్ అంటూ ఎవరూ లేరు. ఆయనే హైకమాండ్. అందుకే తన మాటే శాసనం అన్న రీతిలో సాగారు. అనేక అవకతవకలను వెలికితీస్తున్న క్రమంలో ఇక్కడే సిఎంగా రేవంత్ కొంత కఠినంగానే ఉండాలి. ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే వేగంగా దూసుకు పోవాలి. ప్రజల్లో పాలనపట్ల నమ్మకం కలిగించాలి. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. ఈ క్రమంలో బిఆర్ఎస్ అవినీతిని ఎండగడుతూనే ప్రజల సంక్షేమం కోరి ముందుకు సాగాలి. పనుల్లో వేగం పెంచాలి. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేయాలి. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేయాలి. ఎన్నికలయ్యాక వేగంగా ప్రజల్లో సమస్యలపై పరిష్కారానికి చర్యలకు పూనుకోవాలి. వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. కెసిఆర్ అండ్ కో చేస్తున్న ఆరోపణలను గట్టిగా తిప్పి కొడుతూనే..వారి అవినీతిపై వేగంగా చర్యలకు ఉపక్రమించాలి. కేవలం ఆరోపణలతో కాలక్షేపం చేస్తే ప్రజలు కూడా నమ్మరు. చేసిన ఆరోపనలను నిరూపించగలగాలి. అప్పుడే ప్రజల్లో బలమైన నమ్మకం ఏర్పడుతుంది.

# మోడీ కాంగ్రెస్ పార్టీ ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని చూస్తున్నారు...

**- మోడీ,అమిత్ షా కుట్రలను దేశ ప్రజలు గమనిస్తున్నారు..**
**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే. బాబురావు..**






కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 విభారె న్యూస్..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆర్థిక మూలాల పైన దెబ్బతీయాలని చూస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబు రావు అభిప్రాయపడ్డారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బాబురావు మాట్లాడుతూ త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో ప్రధాని నరేంద్ర మోడీ జాతీయ కాంగ్రెస్ పార్టీని ప్రత్యక్షంగా ఎదుర్కొనలేక పరోక్షంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆర్థిక మూలాలు కాంగ్రెస్ పార్టీ అకౌంట్ లను నిలుపుదల చేయించి ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశ ప్రజల ఆశీస్సులు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ఇలాంటి తాటాకు చప్పుల్లకు భయపడదని కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ అని దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అభిమానిస్తున్నారని కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని తెలియజేశారు. రాష్ట్రంలో షర్మిలమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేయడానికి సుమారు 1500 మంది దరఖాస్తు చేసుకున్నారని. అధిష్టానం నేడు 114 అసెంబ్లీ, అయిదు పార్లమెంటు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిందని అందులో కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పీజీ రాంపుల్లయ్య యాదవ్, కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పరిగెల మురళీకృష్ణ పేర్లను అధిష్టానం ప్రకటించిందని తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలలో ముఖ్యమైనవి రైతులకు పెట్టుబడి మీద 50% లాభంతో మద్దతు ధర, నిరుద్యోగులకు కేంద్రం ద్వారా 30 లక్షలు రాష్ట్రం ద్వారా రెండు లక్షల 25 వేల ఉద్యోగాలు, ఉపాధి హామీ కూలీలకు సగటున 400 రూపాయల వేతనం, 150 రోజుల నుండి 200 రోజులకు పని దినాలు పెంపు, పెన్షన్లు వృద్ధులకు వితంతువులకు 4000 వికలాంగులకు 6000, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రాష్ట్రానికి 10 సంవత్సరముల ప్రత్యేక హోదా, ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇంటి నిర్మాణము,గృహ లక్ష్మీ పథకం కింద గృహిణికి నెలకు 8333 రూపాయలు అనగా సంవత్సరానికి లక్ష రూపాయలు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే ఈ హామీలన్నీ అమలు చేస్తుందని రాష్ట్రంలో బిజెపి పాలన సాగుతుందని బిజెపి అంటే బాబు,జగన్, పవన్ అని మోడీ ప్రభుత్వంలో దేశ ప్రజలకు అప్పులు అంబానీ, ఆదానీలకు ఆస్తులు కల్పించారని. మోదీ పది సంవత్సరాల్లో 100 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. అలాగే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి 20 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ప్రజలను సంక్షేమ పథకాల ముసుగులో మభ్యపెడుతున్నాడని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆస్తులను తెలంగాణ రాష్ట్రానికి ధారాధత్తం చేశారని,వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కేవలం 30 శాతం ప్రజలకు మాత్రమే అందుతున్నాయని అవి క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని విమర్శించారు.అనంతరం కోడుమూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే పి.మురళీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని 2009 నుండి 2014 సంవత్సరంలో స్వర్గీయ కోట్ల విజయభాస్కర్ రెడ్డి,వారి కుటుంబం ఆశీస్సులతో కోడుమూరు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందానని ఐదు సంవత్సరములు పనిచేశానని నన్ను గెలిపించిన కోడుమూరు నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేయు చున్నానని, కోడుమూరు నియోజకవర్గంలో అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, కే రోశయ్య,ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని కనుక నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి అధిష్టానం నాకు టికెట్ కేటాయించినందుకు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి కి సిడబ్ల్యూసి సభ్యులు ఎన్ రఘువీరా రెడ్డి కి గిడుగు రుద్రరాజు కి డిసిసి అధ్యక్షులు కే బాబురావు కి నియోజకవర్గ నాయకులకు జిల్లా కార్యవర్గ సభ్యులకు కోడుమూరు కాంగ్రెస్ నాయకులకు కోడుమూరు నియోజకవర్గ బూత్ స్థాయి ఏజెంట్లకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కోడుమూరు నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరిస్తారని నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో తప్పకుండా గెలుస్తానని నమ్మకం ఉందని కోడుమూరు నియోజకవర్గంలో నాలుగు మండలాలు, 90 గ్రామాలు ఉన్నాయని ప్రతి గ్రామంలో ప్రజలు ఆప్యాయంగా పలకరించారని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఉండవెల్లి వెంకటన్న, జిల్లా కాంగ్రెస్ ప్రణాళిక కమిటీ చైర్మన్ ఎస్ రామస్వామి, కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం, డిసిసి ఉపాధ్యక్షులు బి బతకన్న కె వెంకటరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ గుప్త, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ చైర్మన్ ఈ లాజరస్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల కాంగ్రెస్ నాయకులు పసుపల ప్రతాపరెడ్డి సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఏ లలిత హైమావతి మొదలగు వారు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులపై పూర్తి స్పష్టత ఉండాలి..

**-ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పోలింగ్ సిబ్బంది తూచ తప్పకుండా పాటించాలి.. -జిల్లా కలెక్టర్ డా.జి.సృజన..**






ఫోటో రైటప్.. -మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన...ఎమ్మిగనూరు ఏప్రిల్ 3 విభారె న్యూస్..పోలింగ్ విధులపై పోలింగ్ సిబ్బందికి స్పష్టమైన అవగాహన ఉండడంతో పాటు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం ఎమ్మిగనూరులోని బాబు ఫంక్షన్ హాలులో ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబంధించి సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణ పై బూత్ లెవెల్ స్థాయి అధికారులకు,సెక్టోరల్ అధికారులకు,ఎంసిసి బృందాలకు నియోజకవర్గ స్థాయిలో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలపై పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి అవగాహన కల్పించేందుకు గాను ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధులలో సిబ్బంది సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఎన్నికల కమిషన్ ఇచ్చిన మార్గనిర్దేశకాలను పాటిస్తూ వారికి ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. పోలింగ్ రోజున బిఎల్ఓలు,సెక్టార్ ఆఫీసర్లు ఈవిఎంలను ఏ విధంగా కనెక్ట్ చేయాలి, ఏ విధంగా తొలగించాలి, మాక్ పోల్ నిర్వహణ, మాక్ పోల్ స్లిప్స్ నిర్వహణ, మాక్ పోల్ క్లియర్ చేయడం, పోలింగ్ యంత్రాలపై పూర్తి స్థాయి అవగాహన పెంచుకోవాలన్నారు. పోలింగ్ పూర్తి అయిన వెంటనే కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిప్యాట్ మిషన్లు, వివి ప్యాట్ స్లిప్స్, పిఓ డైరీ 17(సి), పిఓ రిపోర్ట్ తో స్ట్రాంగ్ రూమ్ లో చేర్చేలా పోలింగ్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. అందరికంటే ముందుగా ఎన్నికలకు సంబంధించిన విధులను బిఎల్ఓలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాలో ఉండాల్సిన ఓటరు ఉండకూడదని, ఉండకూడని వ్యక్తి ఉండాలని కూడా నిర్ణయాలను బిఎల్ఓలు సొంతంగా తీసుకోకూడదన్నారు. ప్రతి ఒక్క మార్పు/చేర్పు/తొలగింపు కానీ పూర్తి స్థాయిలో ఫార్మ్ రూపంలో ఉండంతో పాటు తీసుకున్న ఫార్మ్ పై ఏ నిర్ణయం తీసుకున్నారు అనేది స్పీకింగ్ ఆర్డర్స్ రూపంలో ఉండాలని అందులో బిఎల్ఓ, ఏఈఆర్ఓ, ఈఆర్ఓ సంతకం ఉందో లేదో చూసుకోవాల్సిన బాధ్యత బిఎల్ఓలదే అన్నారు. డిస్పోజ్ చేసిన డాక్యుమెంట్స్ సరిగ్గా చేశారా లేదా అని తహశీల్దార్లు కూడా పరిశీలించాలన్నారు. మార్చి 26వ తేది నాటికి తొలగింపులు ఆపేసినప్పటికీ,చేర్పులకు సంబంధించి ఏప్రిల్ 25వ తేది వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా మార్కెడ్ కాపీ (85సం.లు పైబడి, పిడబ్ల్యూడి, షిఫ్ట్, చనిపోయిన ఓటర్స్ జాబితా) తయారు చేయాల్సిన బాధ్యత బిఎల్ఓల మీద ఉంటుందన్నారు. బిఎల్ఓలు పోలింగ్ కు మూడు రోజులు ముందు ఓటర్ స్లిప్స్ పంపిణీని పూర్తి చేయాలని, అందులో ఏవైనా స్లిప్స్ మిగిలిపోతే ఆర్ఓకు అందజేయాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లు, బిఎల్ఓలు ఈవిఎంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ రోజున పోల్ స్టార్ట్ అయిందన్న రిపోర్ట్ ఉ.7గం.ల కల్ల ఇవ్వాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లు పోలింగ్ కు సంబంధించిన డాక్యుమెంటేషన్ తో పాటు 17(సి), పిఓ డైరీ, పిఓ రిపోర్ట్ ఈవిఎంతో పాటు స్ట్రాంగ్ రూమ్ కు చేర్చడానికి గాను పిఓలతో సదరు రిపోర్ట్స్ ను వ్రాయించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలకు సంబంధించి పోలింగ్ కోసం వచ్చే ఓటర్ల కంటే ముందు రోజే వచ్చి అక్కడే విధులు నిర్వహించే సిబ్బందిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. ఒకవేళ ఇంకా పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి లోపాలు ఉన్నాయని సెక్టోరల్ అధికారులు, బిఎల్ఓలు మా దృష్టికి తీసుకొని వస్తే అందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సెక్టార్ ఆఫీసర్లు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల దారులకు మరమ్మత్తులు అవసరమైతే ఆర్ఓ ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి తెలిపితే అందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా లా అండ్ ఆర్డర్ నిర్వహణ కోసం సెక్టార్ ఆఫీసర్లకు మెజిస్టీరియల్ పవర్స్ ఇవ్వడం జరిగిందని, అందుకు గాను తహశీల్దార్లు, రిటర్నింగ్ అధికారులు సెక్టార్ ఆఫీసర్లకు వాటి వినియోగంపై వారికి శిక్షణ ఇవ్వాలన్నారు.ఎన్నికల నిర్వహణలో ఎంసిసి టీమ్స్ కళ్లు, చెవులు, కాళ్లు, చేతులుగా ఉంటూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ విధులను నిర్వహించాల్సి ఉంటుందన్నారు.ప్రతి ఒక్క ఓటరు వారి యొక్క ఓటును ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా వారికి నచ్చిన వారికి ఓటు వేసుకునేలా వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ఎంసిసి టీమ్స్ మీద ఎంతగానో ఉందన్నారు. ఎవరైనా తప్పులు చేస్తే వారి మీద చర్యలు తీసుకుంటాం అన్న భరోసాను ప్రజలకు కల్పించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఉన్న హోర్డింగులపై ఉన్న బ్యానర్స్, పోస్టర్స్, గోడ మీద వ్రాతలు ఉండకుండా చూడడంతో పాటు తాత్కాలిక పోస్టర్లు ఏర్పాటుకు ఆర్ఓ అనుమతి తప్పనిసరి అన్నారు. ప్రైవేటు భవనాలపై అయితే యజమాని అనుమతితో పాటు ముందుగా ఆర్ఓ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా పోస్టర్స్ ఏర్పాటు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.ప్రచారానికి సంబంధించి సువిధ పోర్టల్ ద్వారా అనుమతి పొందాలన్నారు. ఇంటి ప్రచారానికి సంబంధించి కూడా అనుమతి తీసుకోవాలన్నారు, ఒకవేళ ఇంటింటి ప్రచారానికి అనుమతి అవసరం లేదని ఎన్నికల కమిషన్ నుండి వ్రాతపూర్వకంగా వస్తే అప్పుడు ఇంటింటి ప్రచారానికి అనుమతి మినహాయింపు ఇస్తామని ఇప్పటి వరకు సదరు ఆదేశాలు లేనందున ఇంటింటి ప్రచారానికి అనుమతి తప్పనిసరి అన్నారు. ఎన్నికలకు సంబంధించి సి-విజిల్, టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చిన ఫిర్యాదును వంద నిమిషాల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఎన్నికల కమిషన్ జీరో వైలెన్స్ నో రీపోల్( "జివతీనీ ఎతినీశ్రీవనిఇవ, ఔనీ ఖీవజూనీశ్రీశ్రీ) అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, విఎస్టీ, ఎస్ఎస్టి, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ కోసం పడిగాపులు

కుప్పం,చిత్తూరు జిల్లా,కుప్పంలో పింఛన్ల కోసం వృద్ధులు,వికలాంగులు పడిగాపులు కాస్తున్నారు. వాలంటీర్లను పెన్షన్ ఎందుకు ఇవ్వలేదని పెన్షన్ ధారులు అడగడంతో, సచివాలయాల వద్దకు వెళ్లి పెన్షన్ తీసుకోవాలని వాలంటీర్లు చెప్పారని వృద్ధులు వాపోయారు. 3వ తేదీ అయినా పెన్షన్ రాకపోవడంతో అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయాల వద్ద పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు.

## షర్మిల దిష్టి బొమ్మ దగ్ధం

ఏలూరు ,కాంగ్రెస్ పార్టీలో సైతం టికెట్ల రగడ కొనసాగుతుంది ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి నిన్న తొలి జాబితాలో అభ్యర్థులను ప్రకటిం చింది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం... ఈ నేపథ్యంలో దెందులూరు నియోజకవ ర్గంలో అసమ్మతి సెగ వెుందలైందిదెందులూరు నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డివిఆర్కే చౌదరి తెలిపారు. ఏలూరు జిల్లా ఏలూరు నగరంలోని వసంత మహల్ సమీపంలో ఉన్న భవంతి లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అదే విధంగా అధికారంలో లేనప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన వైఎస్ షర్మిల రెడ్డి కుటుంబంలో జరిగిన వివాదాలను తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీకి ఆపాదిస్తున్నారని అంతేకాకుండా జాతీయ పార్టీని సైతం ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజార్చే విధంగా షర్మిల రెడ్డి వ్యవహరిస్తున్నారని దుయ్యపెట్టారు. కష్టపడి పనిచేసిన తనకు ఇంకా కాంగ్రెస్ పార్టీలో ఉండి చేసేదేమీ లేదని నిరాశతోనే పార్టీకి రాజీనామా చేశానని తెలిపారు. పెదవేగి దెందులూరు పెదపాడు ఏలూరు రూరల్ మండలం సంబంధించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులకు సైతం రాజీనామా చేశారు తను ఏ పార్టీలో చేరిపోయేది నిర్ణయించుకొని తెలియజేస్తారని ఈ సందర్భంగాఆలతీని తెలిపారు.

## పింఛన్ల పంపిణీపై కొనసాగుతున్న వివాదం

కడప ,పింఛన్ పంపిణీనూ వివాదం కొనసాగుతునే వుంది. బుధవారం నుంచి సచివాలయాల దగ్గర పెన్షన్లు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషమం తెలిసిందే. పింఛన్ కోసం ఉదయం నుంచి సచివాలయాల దగ్గర వృద్ధులు, వికలాంగులు ఎదురు చూస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం వరకు పింఛన్ల పంపిణీ మొదలు కాలేదు. పెన్షన్ల విషయంలో ప్రధాన పార్టీలు ఒకదానిపై ఒకటి రాజకీయ విమర్శలు చేసుకుంటున్నాయి. వాలంటరీ వ్యవస్థ లేకపోవడం వల్లే పింఛన్ల పంపిణీ ఆలస్యం అవుతాయని వైసిపి వర్గాలు అంటున్నాయి. ఖజానాలో డబ్బులు లేక అధికారులు ఆలస్యం చేస్తున్నారని టీడీపీ ఆరోపిస్తుంది.

# అనంతపురం నుంచి టీడీపీ రెబల్

అనంతపురం, ఏప్రిల్ 3 ఆంధ్రప్రదేశ్ఎన్నికల్లో అసంతృప్తులు బెడద ఇంకా పార్టీలను వదలడం లేదు. ఇప్పటికే అభ్యర్థుల జాబితాలు విడుదలైనప్పటికీ ఆశావాహులు ఇంకా ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నాలు ఆపడం లేదు. ముఖ్యంగా కూటమి పార్టీల్లో ఈ తలనొప్పి ఎక్కువగా కనిపిస్తోంది. తాజాగా అనంతపురం తెలుగుదేశంలో ధిక్కార స్వరాలు గట్టిగానే వినిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అసంతృప్తులను శాంతింపజేసినా ఇక్కడ మాత్రం బుసలు కొడుతూనే ఉన్నారు. తెలుగుదేశం పార్టీ నాలుగో జాబితాలో అనంతపురం అర్బన్ టికెట్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి కాదని దగ్గుబాటి వేకటేశ్వర ప్రసాద్‌కు కేటాయించారు. దీంతో అనంతపురం అర్బన్‌లో నిరసనలు మిన్నంటాయి. అనంతపురం అర్బన్ టిడిపి ఇన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి టికెట్ ఇవ్వకపోవడంపై అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ నేతకు చంద్రబాబు మొండిచేయి చూపారని మండిపడ్డారు. నిరసనలతో ప్రారంభమైన ఆగ్రహం రాజీనామాల వరకు వెళ్లింది. వైకుంఠం ప్రభాకర్ చౌదరి అనుచర వర్గం టీడీపీకి మూకుమ్మడి రాజీనామాలు చేశారు. జిల్లాలోని పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసి నిప్పు పెట్టారు. జిల్లా అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ఇంటి దగ్గర సైతం పెద్ద ఎత్తున నిరసనలు చేసి వైకుంఠం ప్రభాకర్ చౌదరికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అధినేత తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే అనంతపురం అర్బన్ టిడిపి స్థానం గెలుపు పై ఆశలు వదులుకోవాలని గట్టిగా హెచ్చరించారు. మరోవైపు ప్రభాకర్ చౌదరి అనుచర వర్గం పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహిస్తూ భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించడం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. వైకుంఠం ప్రభాకర్ చౌదరి పార్టీలో ఉంటారా లేక పార్టీ మారతారా అన్న చర్చ జోరుగా సాగుతోంది. అనంతపురం అర్బన్ టికెట్ ప్రకటించకపోవడంపై తీవ్ర మనస్థాపానికి గురైనట్లు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఎబిపి దేశంతో తెలిపారు. ఈ విషయంపై అధినేత చంద్రబాబు మరోసారి పునర్ ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పార్టీ తరపున ప్రభాకర్ చౌదరిని కలిసి బుజ్జగించారు. తెలుగుదేశం పార్టీలో ఇన్నేళ్లుగా రాజకీయాలు చేస్తున్నాని వాపోయారు. గత ఐదేళ్ల నుంచి వైసీపీ ప్రభుత్వం తనపై తన అనుచరులపై ఎన్నో కేసులు బనాయించినా వెనక్కి తగ్గకుండా పని చేశామన్నారు ప్రభాకర్ చౌదరి. వ్యాపారాల పైన కూడా వైసిపి ప్రభుత్వం ఆంక్షలు విధిస్తూ అనేక ఇబ్బందులకు గురి చేయడంతో పార్టీ కోసం వాటిని సగం ధరకే అమ్మేసుకున్నానని ప్రభాకర్ చౌదరి తెలిపినట్లు సమాచారం. పార్టీ కోసం ఇంత కష్టపడినా తనకు కాకుండా మరో వ్యక్తికి అనంతపురం అర్బన్ టికెట్ ఎలా కేటాయిస్తారని ప్రభాకర్ చౌదరి ప్రశ్నించారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి ప్రతిపక్షంలో కోట్లు ఖర్చుపెట్టి క్యాడర్‌ను పక్కకి వెళ్లకుండా చూసుకున్న తనకు ఆఖరి నిమిషంలో ఇలా చేయటం కరెక్టేనా అంటూ నిలదీశారు. చంద్రబాబు అనంతపురం అర్బన్ టికెట్ పై పునరాలోచన చేయాలని ప్రభాకర్ చౌదరి సానుభూతిపరులు చంద్రబాబుకు వినతులు పంపించారు. అనంతపురం అర్బన్ టికెట్‌ను వైకుంఠ ప్రభాకర్ చౌదరి కేటాయించాలని లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ ఓటమి ఖాయమని తెలిపారు. భవిష్యత్తు కార్యాచరణ పై వైకుంఠం ప్రభాకర్ చౌదరి పలు దపాలుగా క్యాడర్, సానుభూతిపరులతోను మీటింగ్‌లు పెట్టుకున్నారు. భవిష్యత్తులో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలని కూలంకుషంగా చర్చిస్తున్నారు. పార్టీలోనే ఉండాలా లేక పార్టీ

మారాలా అన్నదానిపై ప్రధానంగా చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాత్రం పార్టీలోనే ఉంటా అని తెలిపినప్పటికీ ప్రభాకర్ చౌదరి సానుభూతిపరులు ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగాలని ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. కొన్ని అసెంబ్లీ, ఎంపీ స్థానాల మార్పుపై టిడిపి అధినేత చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. వీటిలో నరసాపురం, ఏలూరు పార్లమెంటు అభ్యర్థుల బదలాయింపుపై బిజెపితో చర్చలు జరపనున్నట్లు సమాచారం. అనపర్తి అనంతపురం అర్బన్‌తోపాటు తంబాలపల్లిలో తీవ్ర అసంతృప్తి ఎగసిపడడంతో టికెట్ల కేటాయింపుపై రీ సర్వే చేస్తారని ప్రచారం. దీంతో అనంతపురం అర్బన్ టికెట్ మార్పుపై కూడా చర్చ జోరుగా సాగుతోంది.

# దివిసీమను ఏలేది ఎవరో...

విజయవాడ, ఏప్రిల్ 3 కృష్ణా జిల్లాలోని తీరప్రాంత నియోజకవర్గమైన అవనిగడ్డకు ఒకవైపు కృష్ణనది ఉండగా... మరోవైపు సముద్రం సరిహద్దులుగా ఉన్నాయి. కృష్ణానది సముద్రంలో కలిసేది ఇక్కడే. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని అవనిగడ్డ కృష్ణా డెల్టాలోని కీలక ప్రాంతం. కాంగ్రెస్, తెలుగుదేశం పోటాపోటీగా గెలుపొందిన అవనిగడ్డలో ప్రస్తుతం వైసీపీ( పాగా వేసింది. ఆ పార్టీ నుంచి సింహాద్రి రమేశ్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారుఅవనిగడ్డ నియోజకవర్గం 1962లో ఏర్పాటైంది. అప్పట్లో కృష్ణా జిల్లావ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రభావం ఉన్నా...అవినిగడ్డలో మాత్రం కాంగ్రెస్ బలంగా ఉంది. తొలిసారి జరిగిన ఎన్నికల్లో యార్లగడ్డ శివరామప్రసాద్ విజయం సాధించారు. ఆ తర్వాత 1967లోజరిగిన ఎన్నికల్లోనూ మరోసారి ఆయనే గెలుపొందారు. ఆ తర్వాత 1972 జరిగిన ఎన్నికల్లో మాజీమంత్రి మండలి కృష్ణారావు విజయం సాధించారు. వరుగా మూడుసార్లు గెలిచి ఆయన హ్యాట్రిక్ సాధించారు. 1978, 1983లోనూ విజయం సాధించి దివిసీమపై చెరగని ముద్ర వేశారు. 1978లో జనతాపార్టీ అభ్యర్థి అర్జునరావు పై విజయం సాధించారు 1983లో రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం గాలి వీచినా...అవనిగడ్డలో మాత్రం కాంగ్రెస్ తరపున మండలి కృష్ణారావు గెలుపొందడం విశేషం. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి వక్కపట్ల శ్రీరామ్‌ప్రసాద్‌పై విజయం సాధించారు. 1985లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో మాత్రం తెలుగుదేశం పార్టీ నుంచి సింహాద్రి సత్యనారాయణరావు విజయం సాధించారు. మూడుసార్లు వరుసగా గెలిచిన మండలి కృష్ణారావును ఆయన ఓడించారు. ఆ తర్వాత 1989లో జరిగిన ఎన్నికల్లో మళ్లీ వీరిద్దరే పోటీ చేయగా కేవలం 167ఓట్ల తేడాతో సింహాద్రి సత్యనారాయణ విజయం సాధించడం విశేషం. 1983లో రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం గాలి వీచినా అవనిగడ్డలో కాంగ్రెస్ గెలిచింది. 1989లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచినా అవనిగడ్డలో మాత్రం ఓటమిపాలవ్వడం విశేషం. 1994లో తెలుగుదేశం నుంచి మరోసారి సింహాద్రి సత్యనారాయణ పోటీ చేయగా...కాంగ్రెస్ తరపున మండలి కృష్ణారావు తనయుడు బుద్ధప్రసాద్ పోటీపడ్డారు. ఈ ఎన్నికల్లోనూ వరుసగా మూడోసారి గెలిచి సింహాద్రి సత్యనారాయణ హ్యాట్రిక్ విజయం అందుకున్నారు. 1999లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి మరోసారి మండలి బుద్ధప్రసాద్పోటీ చేసి తెలుగుదేశం అభ్యర్థి బూరగడ్డ రమేశ్‌నాయుడుపై కేవలం 800 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2004లోనూ కాంగ్రెస్ నుంచి మండలి బుద్ధప్రసాద్ పోటీ చేయగా...తెలుగుదేశం బూరగడ్డ రమేశ్‌నాయుడిని పోటీకి నిలిపింది. ఈ ఎన్నికల్లోనూ మండలి గెలిచి రెండోసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. తండ్రిలాగా హ్యాట్రిక్ విజయంపై కన్నేసిన మండలి బుద్ధప్రసాద్.... 2009లోనూ కాంగ్రెస్ తరపున పోటీ చేశారు. తెలుగుదేశం నుంచి అంబటి బ్రాహ్మణయ్య పోటీ చేసి స్వల్ప ఓట్లు 417 తేడాతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ప్రజారాజ్యం నుంచి

సింహాద్రి రమేశ్( పోటీపడి మండలి గెలుపు అవకాశాలను దెబ్బతీశారు. రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీని వీడి మండలి బుద్ధప్రసాద్ తెలుగుదేశంలో చేరారు. 2014 ఎన్నికల్లో అవనిగడ్డలో ఆసక్తికర పోటీ నడిచింది. తెలుగుదేశం నుంచి మండలి బుద్ధప్రసాద్ పోటీపడగా...వైసీపీ నుంచి సింహాద్రి రమేశ్ బరిలో నిలిచారు. గతంలో వీరి తండ్రులు సైతం ప్రత్యర్థులుగ పోటీపడ్డారు. కాకాపోతే రమేశ్ తండ్రి తెలుగుదేశం నుంచి పోటీలో ఉండగా..ఇప్పుడు ఆయన వైసీపీ నుంచి బరిలో దిగారు. ఇక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మండలి కృష్ణరావు తనయుడు తెలుగుదేశంలో చేరి ఆ పార్టీ నుంచి పోటీపడ్డారు. తన తండ్రిని ఓడించిన సింహాద్రి సత్యనారాయణ కుమారుడు రమేశ్‌ను ఈ ఎన్నికల్లో ఓడించి మండలి బుద్ధప్రసాద్ బదులు తీర్చుకున్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఉపసభాపతి పదవి సైతం దక్కించుకున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లోనూ మరోసారి వీరిద్దరే పోటీ చేయగా...వైసీపీ నుంచి సింహాద్రి రమేశ్ గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. పొత్తులో భాగంగా ఈసారి ఈసీటును తెలుగుదేశం మిత్రపక్షాలకు కేటాయించగా...వైసీపీ నుంచి మాత్రం మరోసారి సింహాద్రి రమేశ్ బరిలో దిగుతున్నారు.

## పారాచూట్ లీడర్స్ కే టిక్కెట్లు

విజయవాడ, ఏప్రిల్ 3 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఏపీ పాలిటిక్స్ రసవత్తరంగా మారతున్నారు. కండువా మారిస్తే టికెట్ గ్యారంటీ. పారాచూట్ నేతలు భారీ సంఖ్యలో జనసేనలో ల్యాండ్ అవుతున్నారు. ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను తన్నుకు పోతున్నారు. వలస నేతల దెబ్బకు ఒరిజినల్ నేతలు పులుసులో పడ్డారు. దిగుమతి అవుతున్న నేతలతో పాత లీడర్లు పరేషాన్ అవుతున్నారు.కండువా మార్చెయ్.. టికెట్ పట్టెయ్. ఈ ఫార్ములా జనసేనలో బాగా వర్కవుట్ అవుతున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా టీడీపీ నుంచి జనసేనలో చేరుతున్న నేతలకు టికెట్‌పై అభయం దొరుకుతోంది. వైసీపీ నుంచి కూడా జనసేన లోకి జంప్ కొట్టి ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు దక్కించుకున్నారు కొందరు నేతలు. పొత్తులో భాగంగా 21 ఎమ్మెల్యే, 2 ఎంపీ సీట్లను జనసేనకు కేటాయించారు. జనసేన నుంచి చాలామంది నేతలు కర్చీఫ్ వేసుకుని కూర్చున్న స్థానాల్లో కూడా టీడీపీ, వైసీపీ నుంచి దిగుమతి చేసుకున్న నేతలే టికెట్లు దక్కించుకున్నారు. జనసేనకు కేటాయించిన రెండు ఎంపీ స్థానాల్లో ఒకటి వైసీపీ నుంచి వచ్చి జనసేన కండువా కప్పుకున్న నేతకే దక్కింది. అంటే ఎంపీ సీట్లలో 50 శాతం పారాచూట్ నేతలకే దక్కాయి. ఇక జనసేనకు కేటాయించిన 21 అసెంబ్లీ స్థానాల్లో కూడా మూడో వంతుకు పైగా సీట్లను టీడీపీ, వైసీపీ నుంచి వచ్చిన పారాచూట్ లీడర్సే దక్కించుకున్నారు. ఇది మొదటినుంచి జనసేననే నమ్ముకున్న నేతలకు మింగుడు పడకపోయినా, పొత్తు ధర్మం వాళ్లను చిత్తు చేస్తోంది.టీడీపీ నుంచి అవనిగడ్డ అసెంబ్లీ టికెట్ ఆశించారు మండలి బుద్ధప్రసాద్. కానీ పొత్తులో ఆ స్థానాన్ని జనసేనకు కేటాయించారు. దీంతో టీడీపీ నుంచి జనసేనలో చేరిన మండలికి లైన్ క్లియర్ అయిందని సమాచారం. ఇక పాలకొండలో కూడా సేమ్ సీన్ కనిపిస్తోంది. పాలకొండ అసెంబ్లీ స్థానాన్ని జనసేనకు కేటాయించారు. దీంతో నిమ్మక జయకృష్ణ..టీడీపీని వీడి జనసేన కండువా కప్పుకున్నారు. ఆయనకు టికెట్ రావడం లాంఛనమే అంటున్నారు. అంతకుముందు సైకిల్ దిగి జనసేన కండువాను కప్పుకున్న పులపర్తి రామాంజనేయులు.. భీమవరం జనసేన అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఇక వైసీపీ నుంచి జనసేనలో చేరిన ఆరణి శ్రీనివాసులకు తిరుపతి అసెంబ్లీ టికెట్ దక్కింది.ఏపీ వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన విశాఖ సౌత్ సీటు కూడా పారాచూట్ నేతకే దక్కింది. వైసీపీని వీడి జనసేన కండువా కప్పుకున్న వంశీకృష్ణకు టికెట్ దక్కింది. ఇక వైసీపీ నుంచి జనసేనలో చేరిన పంచకర్ల రమేష్ బాబు పెందుర్తి అసెంబ్లీ టికెట్ దక్కించుకున్నారు. రైల్వే కోడూరు జనసేన అభ్యర్థి డాక్టర్ యనమల భాస్కర రావు కూడా వైసీపీ నుంచి పవన్ పార్టీలోకి దిగుమతి అయిన నేత. ఇక దశాబ్దానికి పైగా వైసీపీతో కొనసాగిన బాలశౌరి?జనసేన నుంచి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు.టీడీపీ, వైసీపీ నుంచి జనసేనకు అభ్యర్థులు సప్లయ్ అవుతున్నారు. పారాచూట్ నేతలకు టికెట్ గ్యారంటీ స్కీమ్.. గ్లాసు నేతలను పరేషాన్ చేస్తోంది.

# రఘురాముడి కోసం చంద్రన్న

ఏలూరు, ఏప్రిల్ 3,రఘురామకృష్ణం రాజు ఎటూ కాకుండా పోయారు. ఆయనకు కూటమిలో ఏ పార్టీ టికెట్ ప్రకటించలేదు. బిజెపి టిక్కెట్ వస్తుందని భావించిన రఘురామకృష్ణం రాజు.. టిడిపి, జనసేనలో చేరలేదు. చివరకు బిజెపి అంతర్గత రాజకీయానికి రఘురామకృష్ణంరాజు బలి అయ్యారు. ఆయన బిజెపి నుంచి నరసాపురం ఎంపీ సీటును ఆశించారు. కానీ బిజెపి అనూహ్యంగా భూపతి రాజు శ్రీనివాస వర్మను అభ్యర్థిగా ప్రకటించింది. అయితే తెర వెనుక జగన్ ఈ విషయంలో చక్రం తిప్పారని.. బిజెపిలోని ప్రో వైసిపి నేతలతో రఘురామకృష్ణంరాజు కు టికెట్ రాకుండా చేశారని తెలుస్తోంది. అయితే రఘురామకృష్ణంరాజుకు టికెట్ రాలేదంటే.. అది జగన్ విజయం అవుతుందని.. అందుకే ఎట్టి పరిస్థితుల్లో ఆయనకు టిక్కెట్ ఇవ్వాలని టిడిపి తో పాటు జనసేన భావిస్తోంది. ఆ రెండు పార్టీల్లో అభిప్రాయం ఉంది కనుకే.. ఈ ఎన్నికల్లో తాను తప్పకుండా పోటీ చేస్తానని రఘురామకృష్ణంరాజు పదే పదే చెబుతున్నారు.చంద్రబాబు ప్రజాగళం ప్రచార కార్యక్రమాన్ని నిలిపివేశారు. ఎన్నికల వ్యూహరచనలో ఉన్నారు. పొత్తులో భాగంగా సీట్లు కోల్పోయిన చోట అసంతృప్త వాదులను పిలిచి మాట్లాడుతున్నారు. అదే సమయంలో కూటమిలో అభ్యర్థులను సైతం సర్దుబాటు చేసే పనిలో పడ్డారు. ముఖ్యంగా బీజేపీ, టిడిపి పోటీ చేయబోయే నియోజకవర్గాల్లో చేర్పులు మార్పులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా రఘురామకృష్ణం రాజు కోసం చంద్రబాబు బిజెపికి కీలక ప్రతిపాదన పెట్టినట్లు తెలుస్తోంది.నరసాపురం పార్లమెంటు స్థానాన్ని టిడిపికి విడిచిపెట్టి.. ఏలూరు పార్లమెంట్ స్థానాన్ని బిజెపికి తీసుకోవాలని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. దీనిపైనే ఇప్పుడు చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి బిజెపి నుంచి నరసాపురం ఎంపీ సీటు తనకు వస్తుందని రఘురామకృష్ణంరాజు ధీమాగా ఉండిపోయారు. అయితే ఆ పార్టీలో అంతర్గతంగా జరిగిన పరిణామాలతో రఘురామకృష్ణం రాజుకు బిజెపి టికెట్ దక్కలేదు. అటు టిడిపి, జనసేన జాబితాలో సైతం రఘురామ పేరు లేదు. దీంతో వైసీపీ సంబరాలు చేసుకుంది. రఘురామకృష్ణం రాజుకు తగిన శాస్తి జరిగిందని సోషల్ మీడియాలో ట్రోల్ చేసింది. అయితే రఘురామ ఈ ఎన్నికల్లో పోటీ చేయకుంటే జగన్ దే పై చేయి అవుతుందని చంద్రబాబు భావించారు. అందుకే రఘురామకృష్ణం రాజుకు సొంత నియోజకవర్గం నరసాపురం నుంచి టికెట్ దక్కేలా ప్రయత్నాలు ప్రారంభించారు.పొత్తుల్లో భాగంగా ఏలూరు నుంచి టిడిపి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ పోటీ చేస్తున్నారు. నరసాపురం బిజెపికి కేటాయించడంతో ఆ పార్టీ అభ్యర్థిగా భూపతి రాజు శ్రీనివాస్ వర్మ పేరును ప్రకటించారు. పుట్టా మహేష్ యాదవ్ యనమల రామకృష్ణుడు అల్లుడు. ఈసారి యనమల కుటుంబం నుంచి నలుగురికి టికెట్లు దక్కాయి. టిడిపిలో ఇది విమర్శలకు కారణం అవుతుంది. అందుకే చంద్రబాబు ఒక ఆలోచనకు వచ్చారు. నరసాపురం ఎంపీ సీటును టిడిపికి వదిలితే.. ఏలూరు పార్లమెంట్ స్థానాన్ని బిజెపికి విడిచిపెడతామని చంద్రబాబు ప్రతిపాదన పెట్టారు. వాస్తవానికి నరసాపురం టికెట్ రఘురామకృష్ణం రాజుకు బిజెపి ఖరారు చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. అయితే గత నాలుగున్నర సంవత్సరాలుగా వైసిపి పై పోరాటం చేయడంలో రఘురామ ముందంజలో ఉన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో పాటు టిడిపి, జనసేన లతో సన్నిహితంగా మెలిగారు.అటువంటి నాయకుడికి టిక్కెట్ ఇవ్వకపోతే.. జగన్కు బలంగా మారుతుందని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే నరసాపురం ఎంపీ స్థానాన్ని టిడిపికి ఇచ్చేలా.. రఘురామను పోటీ చేయించేలా పావులు కదుపుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి

## పవన్ హత్యకు కుట్ర పన్నింది ఎవరు

కాకినాడ, ఏప్రిల్ 3 పవన్ కళ్యాణ్ పొలిటీషియన్ కంటే ముందు సూపర్ స్టార్.ఆయన చుట్టూ ఒక రక్షణ కవచంలా సెక్యూరిటీ ఉంటుంది. ఆయనను కలవడం అంత ఈజీ కాదు. తెలుగు సినిమా రంగంలో నెంబర్ వన్ స్టార్ గా ఉన్నారు. ఆయనకు సినీ గ్లామర్ పుష్కలం.ఆయన చుట్టూ ప్రైవేట్ సెక్యూరిటీ గట్టిగా ఉంటుంది. కానీ ఇప్పుడు తనపై వైసీపీ అల్లరిమూకలు దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని పవన్ ఆరోపించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే దీనిపై వైసీపీ నేతలు కౌంటర్ ఎటాక్ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ కంటే చిరంజీవిని కలవడం చాలా ఈజీ అని.. అటువంటిది ఆయన పై దాడి ప్రయత్నం అభూతకల్పనగా తేల్చేస్తున్నారు. గతంలోనూ పవన్ ఇటువంటి ఆరోపణలే చేశారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన జనసేన అధినేతగా ఆయన ఫిర్యాదు చేయవచ్చు కదా?అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.ప్రస్తుతం పవన్ తాను పోటీ చేయబోయే పిఠాపురంలో ప్రచారం చేస్తున్నారు. తనతో పాటు తన సిబ్బందిపై బ్లేడ్ బ్యాచ్ దాడి చేసేందుకు ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. గత ఎన్నికలకు ముందు సైతం తనపై హత్యకు ప్లాన్ జరిగిందని.. సుఫారీ ఇచ్చారని మొన్న ఆ మధ్యన ఆరోపణలు చేశారు. అయితే పవన్ గతంలో సైతం లోకేష్ పై ఆరోపణలు చేసిన వైనాన్ని వైసిపి గుర్తు చేస్తోంది. గత ఎన్నికలకు ముందు ఓ సందర్భంలో టిడిపి ప్రభుత్వం తనను ఇబ్బంది పెడుతోందని.. లోకేష్ తనను టార్గెట్ చేసుకున్నారని పవన్ సంచలన ఆరోపణలు చేశారు. అయితే తర్వాత అంశం కనుమరుగు అయ్యింది.ఇప్పుడు అదే లోకేష్ తనకు సోదరుడితో సమానమని పవన్ చెబుతున్నారు.అప్పట్లో చేసిన ఆరోపణలే.. ఇప్పుడు వైసీపీపై చేస్తుండడం విశేషం.పవన్ మీద సన్నని బ్లేడ్లతో దాడులకు తెగబడడానికి ముఠా సిద్ధంగా ఉందా? అన్నది హాట్ టాపిక్ గా మారింది. పవన్ ఇష్టపడే వేలాదిమంది అభిమానులు ఎప్పుడూ ఆయన వెంట ఉంటారు. ఒకవేళ ఎవరైనా అటువంటి ఆకతాయి పనిచేసిన తప్పించుకోగలడా అన్నది పెద్ద డౌట్. పోలీసులు పట్టుకోలోగా అభిమానులే చుట్టుముడతారు. తగిన శాస్తి చేస్తారు. గతంలో కూడా ఇటువంటి అనుభవాలు చాలా ఉన్నాయి. ఇవన్నీ తెలిసి పవన్ జోలికి వచ్చేందుకు ఎవరూ సాహసించరు. ఒకవేళ వైసీపీ ప్రోత్సాహం అందిస్తే ఆ పార్టీకి సైతం మూల్యం తప్పదు. అయితే పవన్ వద్ద ఆధారాల వచ్చాయా? ఉత్త మాటగానే ఆయన అనరు కదా? అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

# వైసీపీకి ఆ 23 పై ప్రత్యేక శ్రద్ధ

నెల్లూరు, ఏప్రిల్ 3 : ఏపీలో కొన్ని నియోజకవర్గాలు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఇవన్నీ కీలక నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలే. రాష్ట్రంలో పేరు మోసిన నాయకులు, వాయిస్ ఉన్న నేతలు పోటీ చేయబోయే నియోజకవర్గాల్లో ఎలాగైనా ఓడించాలని ప్రత్యర్థి పార్టీలు కంకణం కట్టుకున్నాయి. అందుకే వీలైనంత సమయాన్ని ఎక్కువగా ఆ నియోజకవర్గాల ప్రచారానికి కేటాయించాలని అధినేతలు భావిస్తున్నారు. ప్రస్తుతం జగన్ మేం సిద్ధం అంటూ బస్సు యాత్ర చేపడుతున్నారు. రోజుకు ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో యాత్ర ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. చంద్రబాబు సైతం రోజుకు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. మరోవైపు పవన్ కళ్యాణ్ సైతం తన సొంత నియోజకవర్గం పిఠాపురంలో పర్యటన పూర్తి చేశారు. జనసేన పోటీ చేయబోయే నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు.గత ఎన్నికల్లో టిడిపి గెలిచిన 23 అసెంబ్లీ స్థానాలను జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. హిందూపురం, ఉరవకొండ, కుప్పం, గుంటూరు వెస్ట్, చీరాల, పరుచూరు, పాలకొల్లు, పిఠాపురం, నరసాపురం, పెద్దాపురం, విశాఖ నగరంలోని నాలుగు నియోజకవర్గాలు, ఇచ్ఛాపురం, టెక్కలి.. ఇలా చాలా నియోజకవర్గాలను జగన్ టార్గెట్ చేశారు. గత ఎన్నికల్లో అంతటి ప్రభంజనంలో సైతం అక్కడ టిడిపి అభ్యర్థులు గెలిచారు. అందుకే ఈసారి ఒకటికిరెండుసార్లు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## కైలాస ద్వారం వద్ద ఏర్పాట్ల పరిశీలన..




శ్రీశైలం ఏప్రిల్ 03 విభారె న్యూస్..శ్రీశైలం మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలకు కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుండటంతో దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది. కైలాస ద్వారం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన చలువ పందిళు ,,మంచినీటి సరఫరా, శౌచాలయాలను ఈవో పెద్దిరాజు పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## ఈనెల 6 నుంచి శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు...




శ్రీశైలం ఏప్రిల్ 03 విభారె న్యూస్..ఏప్రిల్ 6 నుంచి శ్రీశైలం మహాక్షేత్రంలో ఉగాదిమహోత్సవాలు జరగనున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుంచి పాదయాత్రగా వచ్చే కన్నడ భక్తులకు దాహార్తి తీర్చేందుకు దేవస్థానం నీటి సరఫరా ఏర్పాట్లువిస్తృతంగాచేపట్టింది. ఈ ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి రోజు ఒక కోటి 35 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు.

## శ్రీశైలానికి కన్నడ భక్తులు..




శ్రీశైలం ఏప్రిల్ 03 విభారె న్యూస్..ఉగాది పర్వదినం మొదలవుతుండడంతో కన్నడ భక్తులు శ్రీశైలం మల్లన్న క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరారు. కొంతమంది భక్తులు తమ కాళ్లకు కర్రలు కట్టుకుని మరి పాదయాత్రగా వెళ్లారు. ఎండను సైతం లెక్కచేయకుండా భుజాన కంబి మోసుకుంటూ మాంత్ మల్లయ్య యుగే యుగే అనే నినాదంతో కైలాస ద్వారం గుండా శ్రీశైలం చేరుకొని భక్తిని చాటుకుంటారు.

## జి. మోక్షార్థ్ శశికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీమతి బుట్టా రేణుక...



ఎమ్మిగనూరు ఏప్రిల్ 3విభారె న్యూస్..బుధవారం కర్నూలు లో వైయస్సార్సీపి సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ మధు శేఖర్ యాదవ్ కుమారుడు గొల్ల మోక్షార్థ్ శశి పుట్టినరోజు సందర్భంగా వారి స్వగృహానికి వెళ్లి బాబును ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక ఆశీర్వదించారు..

## శ్రీవారి దర్శనం కోసం జయప్రద రాక

తిరుమల,ఏప్రిల్3( ): శ్రీవారి దర్శనం కోసం సిని నటి జయప్రద మంగళవారం రాత్రి తిరుపతికి చేరుకున్నారు. తిరుమల రెండో ఘాట్ రోడ్డులోని వినాయక స్వామి వారి ని దర్శించుకున్నారు. అనంతరం తిరుమలకు వెళ్లారు. ఆమెతో అక్కడి భక్తులు, సెక్యూరిటీ సిబ్బంది ఫొటోలు తీసుకోన్నారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం...

ఎమ్మిగనూరు ఏప్రిల్ 3 విభారె న్యూస్.అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడిన వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుందామని వెఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కుమారుడు బుట్టా ప్రతుల్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పట్టణంలోని 18 వ వార్డులో కౌన్సిలర్ రంగమ్మ,వార్డ్ ఇంచార్జ్ సోమేష్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీ పీకి మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని విన్నవించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలిస్తామంటూ మభ్యపెట్టి మోసగించేందుకు వస్తున్నారని వారిని నమ్మవద్దని ఓటర్లకు సూచించారు. సీఎం జగనన్న నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ ఫలాలు ఐదేళ్లలో పార్టీలకతీతం గా అన్ని వర్గాలకు అందించారన్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయక పోవడంతో టీడీపీ ప్రభుత్వాన్ని నాడు ప్రజలు ఇంటికి పంపారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఎన్నికలొచ్చాయని మళ్లీ కల్లబొల్లి హామీలు గుప్పించిన టీడీపీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. వైఎస్సార్సీపీతోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.మా అమ్మ అయిన బుట్టా రేణుక కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి,వేయించి గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, కౌన్సిలర్లు నీలకంఠ, డిష్ కేశవ రెడ్డి, వార్డు ఇంఛార్జి చంద్రశేఖర్,కో



ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా ప్రతుల్

ఆప్షన్ మెంబర్ కొండాపురి అబ్రార్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ రజాక్,కన్వీనర్ గొకారి,నాయకులు ఇలాఖత్,యూసుఫ్, రఘువీరా,గౌస్, శీను ,నర్సింహులు,శీను, నాగరాజు, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.బనవాసి ప్రసాదను పరామర్శించిన బుట్టా రేణుక.ఫోటో: పరమశిస్తున్న బుట్టా రేణుకకర్నూల్ లో ఓమిని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బనవాసి గ్రామం ప్రసాదును పరామర్శించిన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు.

# మూకుమ్మడిగా 27 మంది వాలంటీర్ల రాజీనామా

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 03 - నంద్యాల మండలం అయ్యలూరు గ్రామానికి చెందిన 27 మంది వాలంటీర్లు బుధవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఎంపిడిఓ కార్యాలయం లో రాజీనామా పత్రాలను అందజేచారు.ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ టీడీపీ నాయకులు పించన్ ఇవ్వకుండా అడ్డుపడుతూ మహిళలను మాయం చేస్తున్నారని మాట్లాడిన మేము బాధపడలేదు. కానీ వాలంటీర్లలో ఆడపిల్లలు కూడా ఉన్నారు కదా మేము ఎందుకు అలా చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి నెల ఒకటవ తేదీన ఉదయమే నిద్ర లేచి అక్కా ,చెల్లెమ్మలకు అవ్వ, తాతలకు పించన్ ఇచ్చే వాళ్ళమని అలాంటి మా మీద లేనిపోని నిందలు వేస్తూ ఇలా మాట్లాడటం దారుణమన్నారు.కరోనా కాలంలో ఎవరు బయటికి రాని సమయంలో కూడా ప్రజలకు సేవలందించామని తెలిపారు. చిన్న జీతమైన సొంత ఊరిలో ఉద్యోగం చేస్తూ



రాజకీయాలకు అతీతంగా మేము ఎంతోమందికి సేవ చేశామని అయినా కూడా ప్రతిపక్ష నాయకులు మాపై కక్షపూరితంగా లేని పోనివి మాట్లాడం దారుణమన్నారు .మళ్ళీ జగన్ ను గెలిపించడం కోసం జగన్ చేసిన సేవలను ప్రజలకు తెలియజేస్తూ స్వచ్ఛందంగా ప్రజల్లోకి వెళ్తామని తెలిపారు.

# సచివాలయాల్లో పెన్షన్ల పంపిణీ.

## మౌలిక సదుపాయాలపై ఆరా మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 03-ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వున్న నేపథ్యంలో బుధవారం వార్డు సచివాలయాల్లో సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ మొదలైందని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 14-39-42-తది తర వార్డు సచివాలయాల యందు మౌలిక సదుపాయాల పై ఆరా తీశారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ . విభిన్న ప్రతిభావంతులు, దీర్ఘకాలిక వ్యాధితో మంచానికే పరిమితమైన వారు, అస్వస్థతతో ఉన్నవారు, నడవలేక వీల్ చైర్స్ లో ఉన్నవారు, సైనిక సంక్షేమ పెన్షన్ పొందుతున్న వృద్ధ మహిళలకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేస్తారన్నారు. అలాగే ఇతర పెన్షన్ దారులు



సమీప సచివాలయాల్లో ఆధార్ కార్డు లేదా గుర్తింపు కార్డు తీసుకెళ్లి పెన్షన్ పొందవచ్చని తెలిపారు. అన్ని సచివాలయాల వద్ద షామియానా, తాగునీటి సౌకర్యం తదితర వసతులు కల్పించామని పెన్షన్ దారులు ఆతృత పడకుండా పెన్షన్లు తీసుకొని నిదానంగా వెళ్లాలన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పెన్షన్ పంపిణీ ఉంటుందన్నారు. సచివాలయ సిబ్బంది పింఛన్ల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని సూచించారు . పట్టణంలో 19.119 పింఛన్లు ఉన్నాయని తెలిపారు.

# ఎండవేడితో పవన్‌కు తీవ్ర జ్వరం

## తెనాలి పర్యటన రద్దు..

## జ్వరం తగ్గాక షెడ్యూల్ విడుదల

గుంటూరు,ఏప్రిల్3 ): ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం తెనాలి పర్యటించాల్సిన పవన్ పర్యటన రద్దు అయింది.గత మూడు రోజులుగా పవన్ కల్యాణ్ జ్వరంతో బాధపడుతున్నారు. అయినా కొన్ని కార్యక్రమాల్లో పాల్గొనాల్సి వచ్చింది. ఇవాళ జ్వరం తీవ్రత ఎక్కువ కావడంతో హైదరాబాద్ తిరిగి వెళ్లిపోయారు. ఈ క్రమంలో బుధవారం తెనాలిలో జరగాల్సిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది. సాయంత్రం తెనాలిలో ర్యాలీ, సభల్లో ఆయన పాల్గొనాల్సి ఉంది. మంగళవారం ఇరవై కిలోమీటర్లు ఎండలో పవన్ పాదయాత్ర చేశారు. ఎండ వేడిమికి అస్వస్థతకు గురయ్యారు. ఇంకా పూర్తిగా జ్వరం తగ్గక పోవడంతో తెనాలి పర్యటనను పవన్ రద్దు చేసుకున్నారు. మళ్లీ తేదీ, సమయం ప్రకటిస్తామని జనసేన నేతలు తెలిపారు. ఏపీలో ఎండలు మండిపోతున్నాయి. అయినా లెక్క చేయకుండా పవన్ వారాహి విజయ భేరి యాత్ర నిర్వహిస్తున్నారు. ఆయన మండుటెండలో ఏకంగా 20 కిలో మీటర్ల పాటు పాదయాత్ర నిర్వహించారు. దీంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తీవ్ర జ్వరంతో



ఇబ్బంది పడుతున్నారు. ఆయనకు విశ్రాంతి అవసరమని వైద్యులు చెప్పడంతో నేటి తెనాలి పర్యటనను పవన్ రద్దు చేసుకున్నారు. జ్వరం తగ్గిన వెంటనే తిరిగి పర్యటన కొనసాగించనున్నారు. నాలుగు రోజుల క్రితమే అంటే పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలోనే పవన్ అస్వస్థతకు గురయ్యారని తెలుస్తోంది. అయినా లెక్కచేయక పర్యటనను కొనసాగించారు. ఇక ప్రస్తుతం ఆయన తీవ్ర జ్వరంతో బాధపడుతుండటంతో వైద్యుల సూచన మేరకు తన పర్యటనను రద్దు చేసుకున్నారు.

# 30 వ వార్డులో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పాకు బ్రహ్మరథం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 03 -నంద్యాలలో 30 వార్డులో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి కి వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ అమృత స్కీం ద్వారా వెలుగోడు నుండి158 కోట్లతో పూర్తి చేసి ప్రజలకు మంచినీటినందించాం అన్నారు. మెడికల్ విద్యార్థులకోసం 500కోట్ల రూపాయలతో మెడికల్ కళాశాల కళాశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నీటి కొరత లేకుండా 175 కోట్లతో గోరుకల్లు నుండి నంద్యాల లకు నీటి పైపులైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు . శిల్పా సహకార్ ద్వారా పేద ప్రజాలకు 10% శాతం డిస్కౌంట్ ఇస్తుంటే టీడీపీ నాయకులు కడుపు మంటతో వాటిపై కూడా కేసులు వేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్ రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్ పంషావలి వాటి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## ఎపికి చెందిన తల్లీకూతుళ్ల మృతి

అమరావతి,ఏప్రిల్3(ఆర్ఎన్ఎ): అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఏపీవాసులు మృతిచెందారు. ఓరెగాన్ రాష్ట్రంలో ఆగివున్న మరో వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏపీకి చెందిన ఆరేళ్ల పాపతోసహా ఆమె తల్లి అక్కడికక్కడే మృతిచెందారు..మరో ఇద్దరు తీవ్రంగా గాయాపడ్డారు. వీరిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. మృతులు కక్కెర గీతాంజలి, ఆమె ఆరేళ్ల చిన్నారిగా గుర్తించారు. గాయపడిన ఇద్దరు నరేష్ నాయుడు, అతని కుమారుడుగా గుర్తించారు. ఈ ప్రమాదం మార్చి 30 న జరిగినట్లు తెలుస్తోంది. గీతాంజిలి, నరేష్ నాయుడు ఇద్దరు ఆంధ్రప్రదేశ్ లోని కొనకంచి గ్రామానికి చెందినవారు. ఇద్దరు సాఫ్ట్ వేర్లుగా పనిచేస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు. ప్రమాదంలో గీతాంజిలి, ఆమె కుమార్తె ప్రాణాలు కోల్పోయారు. నరేష్ నాయుడు, కుమారుడు చికిత్స పొందుతున్నట్లు అమెరికన్ పోలీసులు తెలిపారు. సౌత్ మెరిడియన్ రోడ్డులో ఆగివున్న మరో వాహనాన్ని చూడకుండా డ్రైవ చేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ఓరెగాన్ పోలీసులు వెల్లడించారు. కుటుంబం మొత్తం కారులో టెంపుల్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# ఎన్నికల్లో పంచేందుకు చీరల నిల్వలు

## డంప్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

విజయవాడ,ఏప్రిల్3 : కృష్ణాజిల్లా పామర్రు మండలం పెరిశేపల్లిలోని చెరుకూరి వెంకన్న చౌదరి ఇంట్లో చీరల డంప్‌ను పోలీసులు వెలికితీశారు. ఎన్నికల్లో పంచేందు సిద్ధంగా ఉంచిన చీరలను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై డీఎస్పీ శ్రీకాంత్ మాట్లాడుతూ..ఎన్నికల్లో పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన పార్టీకి చెందిన చీరలు పట్టుకున్నాం. పోలీసులు వచ్చిన చాలా సమయం తర్వాత యజమాని వచ్చి ఇంటి తాళాల తీశాడు. దీనిపై స్థానికులు సమాచారం ఇవ్వడంతో తనిఖీలు చేశాం. రాత్రి 11.30 గంటలకు సంఘటన స్థలానికి చేరుకున్నాం. సుమారు రూ.10లక్షల విలువ చేసే చీరలుగా ఉన్నట్లు గుర్తించాం. మొత్తం 46 బండిల్స్ చీరలను పోలీసులు సీజ్ చేశారు. విజయవాడకు బుకింగ్ ద్వారా వచ్చినట్లు పోలీసు విచారణలో తేలింది.

# ఎన్నికల్లో పోటీకి దూరంగా సుమలత

## బిజెపిలో చేరబోతున్నట్లు ప్రకటన

బెంగళూరు,ఏప్రిల్3 :రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నటి, ఎంపీసుమలత పోటీకి దూరంగ ఆఉండాల ని నిర్ణయించారు. ఈ విషయాన్ని స్వయంగా ఆమె ప్రకటించారు. దీంతో పాటుగా బీజేపీలో చేరుతున్నట్లుగా కూడా స్పష్టంచేశారు. మండ్యలో మద్దతుదారుల సమావేశంలో సుమలత మాట్లాడుతూ .. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని, ఎన్నికల బరిలో నుంచి తప్పుకున్నట్లు చెప్పారు. దీని ద్వారా జేడీఎస్ అభ్యర్థి, మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామికి ఆమె మద్దతు పలికారు. మాండ్య ప్రజలు తనకు అమ్మ స్థానం ఇచ్చారని, ఈ తల్లిని బిడ్డలకు ఎప్పటికీ దూరం చేయలేరని భావోద్వేగంతో మాట్లాడారు. 2019 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా మాండ్య లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసిన సుమలత భారీ మెజార్టీతో ఎంపీగా గెలిచారు. ఏప్రిల్ 6న బీజేపీలో చేరుతున్నట్లు సుమలత ప్రకటించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190